క్లుప్తంగా

బీజేపీలో చేరిక

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కమ్మర్‌పల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు చింత గణేష్ బీజేపీలో చేరారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎంపీ అర్వింద్ సమక్షంలో చేరగా, కండువా కప్పి గణేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు కమలాకర్ పాల్గొన్నారు.

క్రీడా పరికరాల వితరణ

కమ్మర్‌పల్లి: ఉప్లూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రిభ్‌కో యూరియా కంపెనీ ప్రతినిధులు క్రీడా పరికరాలను వితరణ చేశారు. శుక్రవారం పాఠశాలలో కంపెనీ సేల్స్ మేనేజర్ లక్ష్మీనారాయణ్‌రెడ్డి విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. సొసైటీ చైర్మన్ దేవేందర్, హెచ్‌ఎం దేవన్న తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మాక్లూర్: పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాక్లూర్ మండలం వెంకటాపూర్‌కు చెందిన దాదన్నగారి అమరేందర్ రావు, మాదాపూర్‌కు చెందిన జంగిడి సతీష్‌లు హైదరాబాద్ గాంధీ భవన్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

కమ్మర్‌పల్లి, ఏర్గట్ల కాంగ్రెస్ నాయకులు

కమ్మర్‌పల్లి: బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, నాయకులు పడిగెల ప్రవీణ్, శివనోళ్ల శివకుమార్, దేవారెడ్డి, రేవతి గంగాధర్, తెడ్డు రమేష్, ముత్యం తదితరులున్నారు.

ఏఎంసీ పాలకవర్గానికి సన్మానం

వేల్పూర్: వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్‌గా నియమితులైన గడ్డం నర్సారెడ్డి, గొరాయి నరేందర్‌లను శుక్రవారం వేల్పూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మారాం, మల్లేష్, రమణ, రేవంత్, గంగయ్య, జంగన్న పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలి

నందిపేట(ఆర్మూర్): నందిపేట మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండలానికి చెందిన నాయకులు పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పురన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెంట ఇంద్రుడు, దేగాం గంగారెడ్డి, పిప్పెర సాయరెడ్డి, కంఠం ప్రసాద్ పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే పకడ్బందీగా నిర్వహించాలి

పెర్కిట్(ఆర్మూర్): వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ సూచించారు. మామిడిపల్లిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి సూచనలిచ్చారు. సబ్ యూనిట్ అధికారి సాయి, ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, జగ్జీవన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వరికి రూ.500 బోనస్ ఇవ్వాలి

ఆర్మూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వరి దొడ్డు ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవరాం, నాయకులు యూ.రాజన్న, గంగారాం, ఇస్తారు, తదితరులు పాల్గొన్నారు.

వివక్ష చూపడం సరికాదు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సట్లపల్లి సవిత భర్త గణేష్‌పై గ్రామ సర్వ సమాజ్ వారు కుల వివక్ష చూపడం సరికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ అన్నారు. సుర్బిర్యాల్‌లో శుక్రవారం గణేష్‌ను పరామర్శించిన అనంతరం ప్రమోద్ మాట్లాడారు. గణేష్ నిర్మించుకున్న మడిగెలపై సర్వ సమాజ్ పేరు రాయడం, అలాగే గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను చదును చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. నాయకులు నాగం రాజేష్, నాగం ప్రదీప్ పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే వేడుకలు

మాక్లూర్: దాస్‌నగర్ వద్దగల గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం విద్యార్థులు ఉత్సాహంగా ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి మహాత్మాజ్యోతిబాపూలే బీసీ సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. వైస్ ప్రిన్సిపల్ సరిత, అధ్యాపకులున్నారు.

కొండా లక్ష్మణ్‌కు ఘన నివాళులు

తెలంగాణవాది, ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఆర్మూర్, బోధన్, బాల్కొండ పరిధిలో పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..బాపూజీ ఆశయాల కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, ఎందరికో స్ఫూర్తి కలిగించిన వ్యక్తి అని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



నందిపేటలో ..



బోధన్ పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో..



రెంజల్: దూపల్లిలో గ్రామస్తులు



రుద్రూర్ చేనేత సంఘంలో ..



ఆర్మూర్‌టౌన్: మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో..



బాల్కొండ: జెన్‌కో కార్యాలయంలో..



ఆర్మూర్ పట్టణంలో బాపూజీకి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణవాది



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణవాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాపూజీ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు చింత తిరుపతి, ఉపాధ్యక్షుడు రాజుల కృష్ణమురళి, తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండ మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీవో తదితరులు



కేజీబీవీ విద్యార్థినులకు క్రీడా పరికరాలను అందజేస్తున్న పద్మశాలి సంక్షేమ సేవ సమితి నేతలు

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. వేల్పూర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. పంటలకు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి మొక్కజొన్న, సోయాబీన్, వరి పంటను కొనుగోలు చేయాలన్నారు. కేంద్రం నిర్ణయించిన ధర కంటే క్వింటాలుకు అదనంగా రూ. 500 అదనంగా మా ప్రభుత్వమే ఇచ్చి పంట కొనుగోలు చేస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పి మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. రుణమాఫీ అరకొరగా జరిగిందని, ఆర్డీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

తాత్కాలికంగా రోడ్డును పునరుద్ధరించాలి

వేల్పూర్: వేల్పూర్, రామన్నపేట్ గ్రామాల మధ్య భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్డును తాత్కాలికంగా పునరుద్ధరించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రామన్నపేట్ రోడ్డును పరిశీలించారు. సింగిల్ నుంచి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనందున అందులో నుంచే ఇక్కడ కల్వర్టు నిర్మాణం చేపట్టేలా చూడాలని కోరారు.

ధర్నాను జయప్రదం చేయండి

పెర్కిట్(ఆర్మూర్): కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 30న చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని బీడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యశివాజీ పిలుపునిచ్చారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యశివాజీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను, ఆస్తులను, సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారని ఆరోపించారు. నాయకులు వెంకటేష్, నాగమణి, లక్ష్మి, సరస్వతి, నర్సుబాయి, రాజశ్రీ , విజయ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నేతలు

బాధ్యతల స్వీకరణ.. సన్మానాలు

జిల్లా పరిధిలో శుక్రవారం పలువురు ఎంఈవోలుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు. – సాక్షి నెట్‌వర్క్



బోధన్ రూరల్: ఎంఈవోలను సన్మానిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు



పోతంగల్, కోటగిరి, మోస్రా ఎంఈవోలకు..



వేల్పూర్ ఎంఈవో రేణుకకు..

అందరి సహకారంతోనే లాభాలు

రెంజల్(బోధన్): పాలకవర్గం సభ్యులు, రైతులు, సిబ్బంది సహకారంతో దూపల్లి సహకార సంఘం లాభాల బాటలో నడుస్తుందని విండో చైర్మన్ భూంరెడ్డి అన్నారు. శుక్రవారం దూపల్లి సహకార సంఘంలో చైర్మన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ముందుగా ఇన్‌చార్జి సీఈవో జీవన్‌రెడ్డి సంవత్సర ఆదాయ, వ్యయాలను సభకు వివరించారు. డైరెక్టర్లు కాశం సాయిలు, రాంరెడ్డి, సాయమ్మ, వరలక్ష్మి, సాయిలు, రైతులు పాల్గొన్నారు.



దూపల్లిలో మాట్లాడుతున్న చైర్మన్ భూంరెడ్డి

పచ్చలనడ్కుడ సొసైటీలో..

వేల్పూర్: ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని పచ్చలనడ్కుడ సొసైటీ మహాజనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సొసైటి చైర్మన్ లింబారెడ్డి అధ్యక్షతన శుక్రవారం సొసైటీ మహాజన సభ నిర్వహించారు. చైర్మన్ లింబారెడ్డి మాట్లాడుతూ.. సొసైటీలో 600 మంది సభ్యులు ఉండగా 200 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. డైరెక్టర్లు నర్సారెడ్డి, శేఖర్, రామన్న, నాగమల్లేష్, పాల్గొన్నారు.

ఫకీరాబాద్‌లో..

నవీపేట: షరతులు లేని రుణమాఫీని వర్తింపజేయాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మండలంలోని నాగేపూర్ సొసైటీ చైర్మన్ శైలేష్‌కుమార్ అధ్యక్షతన పరిధిలోని ఫకీరాబాద్ గ్రామంలో మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా తీర్మానాలు రూపొందించారు. వైస్ చైర్మన్ సత్యంరెడ్డి, సీఈవో రమేష్, క్లర్క్ రాజశేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన



రుద్రూర్: కోటగిరి మండలం ఎక్లాస్‌పూర్ క్యాంపులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు శుక్రవారం ధర్నా చేశారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నీటి ఎద్దడి వల్ల పంట పంట పొలాల్లోకి వెళ్లి తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్య గురించి గ్రామ పంచాయతీలో చెప్పినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. మండల అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని కోరారు.

అంకాపూర్‌లో వరంగల్ రైతులు



పంటలను పరిశీలిస్తున్న వరంగల్ జిల్లా రైతులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని వరంగల్ జిల్లా రైతులు శుక్రవారం సందర్శించారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నాబార్డు వారి ఆర్థిక సహాయంతో 50 మంది రైతులు గ్రామాన్ని సందర్శించి పంటలను పరిశీలించారు. పసుపులో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యల గురించి తెలుసుకున్నారు. దిగుబడులు సాధించేందుకు అంకాపూర్ రైతులు అనుసరిస్తున్న పంట మార్పిడి విధానం గురించి తెలుసుకున్నారు. సల్ల చిన్న అనంత్ రెడ్డి, ఆలూర్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు చట్టాలను వినియోగించుకోవాలి



వర్ని: వృద్ధులకు వారసులు ఇబ్బందులు పెడితే వారిని శిక్షించే అధికారం చట్టం కల్పించిందని, చట్టాలను వృద్ధులు వినియోగించుకోవాలని ఆల్ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు వెల్లడించారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా చింతకుంట అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. వృద్ధాశ్రమం వ్యవస్థాపకుడు మోహన్, ఈవీఎం రమణ, సరోజనమ్మ, మదన్మోహన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఆర్మూర్‌టౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అసిస్టెంట్ ప్రొఫెసర్ తొంటి దేవన్న అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యువ టూరిసిమ్ క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్ వారి సహ ఆధ్వర్యంలో వరల్డ్ టూరిసిమ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకుంటే సుందరమైన ప్రదేశాలను చూసేందుకు ప్రపంచ దేశాల ప్రజలు మన దగ్గరికే వస్తారన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, యువ టూరిజం క్లబ్ సభ్యుడు వెంకటేశ్వర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారం..

■ నేడు ఎమ్మెల్యే రాక

నందిపేట(ఆర్మూర్): ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం నందిపేట పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని మండల బీజేపీ అధ్యక్షుడు భూతం సాయరెడ్డి తెలిపారు. నందిపేటలోని కేదారీశ్వర ఆశ్రమంలో జరిగే రాష్ట్రీయ హిందూ వాహిని మహా సమ్మేళనంలో పాల్గొన్న అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు.

■ ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రిలో శనివారం పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు వెటర్నరీ వైద్యుడు గౌతం రాజు శుక్రవారం తెలిపారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో పెంపుడు కుక్కల యజమానులు కుక్కలను తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించాలని కోరారు.

మాక్లూర్ పరిధిలో..

మాక్లూర్: పెంపుడు కుక్కలకు ఈ నెల 28న ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్ పాండేలు శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.

■ అక్టోబరు 2 నుంచి సోయా కొనుగోలు కేంద్రం

వేల్పూర్: వచ్చే నెల 2 నుంచి వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సోయాబీన్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మార్క్‌ఫెడ్ శాఖ సోయాబిన్ కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తోందన్నారు. మద్దతు ధర క్వింటాలుకు రూ.4892 చెల్లిస్తుందన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు తమ ధాన్యం అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	దేవర (తెలుగు) - 9.30, 4.05 10.40, మత్తు వదలరా - 2 (తెలుగు) - 1.05, 7.40
స్క్రీన్-2 –	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 –	దేవర (తెలుగు) - 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-4 –	సత్యం సుందరం- 11.00, 02.40, 6.20, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2 (తెలుగు) - 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుధ్ర (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్ -4	చిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుధ్ర(హిందీ)-3.15, ప్రేమాభి షేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తు వదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుధ్ర (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

సత్యశోధక్ సమాజ్ స్థాపన సభ

నందిపేట(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలో సీపీఐఎంఎల్, ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం సత్యశోధక్ సమాజ్ స్థాపన సభను నిర్వహించారు. నాయకులు కె.గంగాధర్ మాట్లాడుతూ..అంటరానితనం అంతమొందించేందుకు జ్యోతిబా పూలే సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి ప్రజల కోసం ఉద్యమాలు చేశారన్నారు. నేతలు మల్లయ్య, రాజలింగం, వెంకట్, అనంతరావు పాల్గొన్నారు.

వాటర్‌మెన్‌లకు శిక్షణ తరగతులు

బాల్కొండ: మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేసే వాటర్‌మెన్‌లను శుక్రవారం బాల్కొండ రైతు వేదికలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో మోటార్ల మరమ్మతులపై సూచనలు ఇచ్చారు. సకాలంలో నీరు అందేలా చర్యలు తీసుకోవాలో వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ అబ్దుల్ రజాక్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్, ఏఈఈ బస్వరాజ్ పాల్గొన్నారు.

మోస్రాలో భూలక్ష్మి పండుగ

వర్ని: మోస్రా మండల కేంద్రంలో శుక్రవారం భూలక్ష్మి అమ్మవారి పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పోతరాజుల విన్యాసాలు యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

సఫాయి కార్మికులకు వైద్య పరీక్షలు

బాల్కొండ: మెండోరా మండల పరిధిలోని పలు గ్రామాల సఫాయి కార్మికులకు పోచంపాడ్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లి విద్యార్థుల సత్తా



బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లికి చెందిన సాయి సృజన్, సాయి సృఫన్ హైదరాబాద్‌లోని హకీంపేట్‌లో స్పోర్ట్స్ పాఠశాలలో చదువుతున్నారు. ఈ నెల 25 నుంచి 26 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్‌షిప్‌లో వెండి, రజత పతకాలను సాధించి సత్తా చాటారు. విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

చెత్త బయట వేస్తే జరిమానా

ఆర్మూర్‌టౌన్: ప్రజలు చెత్తను బయట వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సిద్ధుల గుట్టపై గల అయ్యప్ప ఆలయంలో వరల్డ్ టూరిజం డే సందర్భంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్ షేక్‌మున్ను, మున్సిపల్ కమిషనర్ రాజు, సానిటరి ఎస్సై గజానంద్, పూర్ణమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్: ఉచిత ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ మండల విద్యాధికారి రాజ గంగారాం సూచించారు. ఆర్మూర్ భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫిజియోథెరపీ వైద్యులు రేణుక, రిసోర్స్ పర్సన్ కిషన్ ఉన్నారు.

అంక్సాపూర్ స్కూల్‌కు ద్వితీయ బహుమతి

వేల్పూర్: అంక్సాపూర్ హైస్కూలుకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో శుక్రవారం ద్వితీయ బహుమతి లభించింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ మేళాలో విద్యార్థులు అభినవ్, శ్రీకాంత్ రూపొందించిన ప్యాడీ డ్రైయింగ్ మిషన్(వరి పంటను ఆరబెట్టే యంత్రం)కు ద్వితీయ బహుమతి రాగా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ముత్తెన్న చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

ఎడపల్లి(బోధన్): అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని ఎడపల్లి నాయబ్ తహసీల్దార్ అనూష తెలిపారు. శుక్రవారం ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన జరిగింది. ఎడపల్లి ఏవో సిద్ది రామేశ్వర్ మాట్లాడారు. ఎంపీడీవో శంకర్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి సాయిలు, ఉపాధి హామీ మండల ఏపీవో శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

రుద్రూర్: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సురేష్ బాబు సూచించారు. రుద్రూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జీపీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేశారు. మురికి కాల్వలు శుభ్రం చేయించాలని, నిలిచిన ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. సమావేశంలో ఎంపీవో లక్ష్మారెడ్డి, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు. కోటగిరిలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో చందర్ పారిశుధ్య పనులు పరిశీలించారు.

స్వర్ణామృత ప్రాశన పంపిణీ

నందిపేట(ఆర్మూర్) నందిపేట కేదారీశ్వర ఆశ్రమంలో శుక్రవారం పిల్లలకు స్వర్ణామృత ప్రాశన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు ఈ ఔషధం బాగా ఉపయోగపడుతుందని ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ తెలిపారు.